# కర్నూలు | నంద్యాల వార్త

14 డిసెంబర్, 2024 శనివారం పేజీలు 4


## మా తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరుస్తాం

- 16న శోభానాగిరెడ్డి జయంతి వేడుకలు
- క్రికెట్ టోర్నమెంట్ సూపర్‌సిక్స్ టెన్నిస్ బాల్ పోటీలు
- టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి

**ఆళ్లగడ్డ, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** క్రీడల పట్ల మా తల్లిదండ్రులు భూమా శోభానాగిరెడ్డి, భూమా నాగిరెడ్డిలకు చాల అసక్తి ఉండేదని క్రీడాకారుల కోసం పట్టణంలో భూమా బాలిరెడ్డి ఇండోర్‌స్టేడియం నిర్మించారని క్రీడల్లో రాణించేవారికి ప్రొత్సాహం అందిస్తు మా తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తామని టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి తెలిపారు. ఈనెల 16న మాజీ ఎమ్మెల్యే భూమా శోభానాగిరెడ్డి జయంతి సందర్భంగా శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని ఎద్దుల పాపమ్మ మైదానంలో సూపక్ సిక్స్ టెన్నిస్ బాల్, క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భూమా శోభానాగిరెడ్డి జయంతికి క్రీడా పోటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. క్రీడల్లో అసక్తి ఉన్న ప్రతి ఒక్కరికి భూమా కుటుంబం ఎల్లవేళల అండగా ఉంటుందన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో క్రీడాల్లో రాణించేప్రతి ఒక్కరికి తగిన ప్రొత్సాహం అందిస్తామని ఆయన తెలిపారు. ఈక్రీడల పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర విజన్ 2047 ఒక చారిత్రాత్మకం

- ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి

**ఆదోని, డిసెంబరు 13, ప్రభాతవార్త**

స్వర్ణాంధ్ర విజన్ 2047 ఒక చారిత్రాత్మకమైన ఘట్టమని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. శుక్రవారం విజయ వాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో సిఎం చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్-2047ను ఆవిష్కరించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047 రాష్ట్ర దశ-దిశను మారుస్తుందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్రమోడీ వికసిత భారత్ 2047కు అనుగుణంగా దేశం ఏ విధంగా రాబోయే రోజుల్లో అభివృద్ధి చెందాలో ఆ విధంగానే రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే మన సిఎం చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర విజన్ 2027కూడా అతిముఖ్యమైనదని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పౌరుని అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి అని అదే దేశాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. ఇందులో ముఖ్యంగా విద్య, ఆరోగ్యం అన్ని వర్గాల సాధికారత, సుపరిపాలన అనే నాలుగు స్థంభాలుగా ఈ విజన్ 2047 ముందుకు వెళ్తుందన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో మెరుగైన పరిపాలన అందించడానికి సిఎం చంద్రబాబు నాయుడు ఆలోచన విధానం, ఆయన యొక్క అనుభవంతో తీసుకొచ్చిన స్వర్ణాంధ్ర 2047ప్రతిఒక్కరూ మద్దతుగా నిలబడి మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడానికి సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి కోరారు.



# అన్నదాతకు అండగా.. భారీ ర్యాలీ..!

- కదం తొక్కిన రైతులు..
- పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం కొనుగోలు చేయాలి
- ఉచిత పంట బీమా పథకాన్ని అమలు చేయాలి
- పంట నష్ట రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి





**నంద్యాల డిశంబరు 13, ప్రభాతవార్త ప్రతినిధి**

వైయస్సార్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో అన్ని జిల్లా కేంద్రాల్లో అన్నదాతకు అండగా వైయస్సార్ సిపి భారీ ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా నంద్యాలలో వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక నూనెపల్లె వద్ద ఉన్న మాజీ ఎంపీ కోచా బ్రహ్మానంద రెడ్డి కార్యాలయం వద్ద నుండి సాగింది. ఇందులో జిల్లాలో ని జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైసిపి మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, మాజీ ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణిరెడ్డి శిల్పా రవిచంద్రకిశోరురెడ్డి కాటసాని రామిరెడ్డి, గుంగుల బ్రిజేంద్రనాద రెడ్డి, నందికొట్కూరు ఇంచార్జి డాక్టరు సుధీర్, మాజీ ఎమ్మెల్సీ గుంగు ప్రభాకరరెడ్డి మున్సుపల్ చైర్మన్ మాబున్నీసా, భూమికిశోరురెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ నూనెపల్లె ఉదయానంద హోటల్ నుండి బారీ ర్యాలీగా తరలి వెల్లి జిల్లా కలెక్టరు కార్యాలయంలో జేసి విష్ణుచరణ్‌కు రైతులు ఎదుర్కొంటున సమస్యలను పరిస్కరించాలని ప్రభుత్వం రైతులకు అండగా నిలవాలని పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించాలని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వైసిపి నాయకులు అందచేశారు. అనంతరం వైసిపి నంద్యాల జిల్లా అద్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డిలు మాట్లాడుతూ అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం రైతులను అదుకోవాలని పంట దిగుబడులకు గిట్టుబాటు ధరలను కల్పించి ప్రభుత్వమే పంట కొనుగోలు చేయాలని డిమాండు చేశారు. రైతులకు పంటల భీమా పథకాన్ని ఉచితంగా రైతులకు ఏర్పాటు చేయాలని పంట నష్టం జరిగిన వెంటనే రైతులను అర్థికంగా ప్రభుత్వం అదుకోవాలని అలాగే అనేక సమస్యలను రైతన్నలు ఎదుర్కొంటు న్నారని వాటిని ప్రభుత్వం పరిస్కరించి అదుకోవాలని డిమాండు చేశారు, గత 2019-2024 సంవత్సరాలల్లో వైసిపి ప్రభుత్వం అదికార ములో ఉన్న కాలంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను కల్పించి యంఎస్‌పి కంటే అదిక ధరలతో ప్రభుత్వమే కొనుగోలు చేయడము జరిగిందని చెప్పారు. ఉచిత పంటల భీమా ఇన్పుట్ సబ్సిడీ అందిస్తూ ఖరీఫ్, రబీ కాలాల్లో రైతులకు అండగా నిలిచిందని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో రైతుల కోసం ఏర్పాటు చేసిన అర్బికే కేంద్రాలను నేడు టిడిపి ప్రభుత్వం నిర్వీర్యం చేయడము జరిగిందన్నారు. గత టిడిపి ప్రభుత్వం చంద్రబాబునాయుడు పాలనలో రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని విమర్శించారు.


• వివరాలు 2లో


## భూ సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తాం



**గోనెగండ్ల డిసెంబరు 13 ప్రభాతవార్త :**

గ్రామాలలో నెలకొన భూ సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించేందు కృషి చేస్తున్నామని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. శుక్రవారం గోనెగండ్ల మండల పరిధిలోని బి అగ్రహారం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ గ్రామ భూ సర్వే పటంను పరిశీలించారు. ఎక్కడెక్కడ సమస్యలు ఉండేది సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు. రీ సర్వేలలో జరిగి పొరపాట్లను సరిచేసేం దుకు రైతుల భూసమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. గ్రామంలో ఈసభకు రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామ రైతులు తమ భూములలో గతంలో సర్వేలు సక్రమంగా నిర్వహించలేదు. మాకు రావాల్సి ఉన్న భూమి ఇక తక్కువగా ఉంది అంటు కొందరు హద్దులు సక్రమంగా చూపలేదని మరి కొందరు ఇలా పలు రకాల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి ఆ సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమం లో రీ సర్వే టీడీ శిరిషా, జనార్ధన్‌రావు, ఆర్ఐ రామకృష్ణ పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక విధానాలను.. అనుసరిస్తున్న కూటమి ప్రభుత్వం

- వ్యవసాయ సీజన్లు ముగుస్తున్నా పెట్టుబడి సాయం లేదు
- కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కదంతొక్కిన రైతన్నలు



**కర్నూలు విద్య, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కూటమి ప్రభుత్వా నికి బుద్ధిచెప్పాలని వైఎస్సార్‌సీపీ ఆద్వర్యంలో రైతన్నలు భారీగా ర్యాలీ నిర్వహిం చారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అదేశాల మేరకు శుక్రవారం అన్నదాతకు అండగా గౌరి గోపాల్ హాస్పిటల్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు వైసీపీ భారీ ర్యాలీ నిర్వహించింది. ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంగాటి శ్రీదేవమ్మ, సాయి ప్రసాద్‌రెడ్డి, ఎమ్మిగనూరు, కోడుమూరు ఇంచార్జీలు బుట్టా రేణుక, ఆదిమూలపు సతీష్, కోట్ల హర్షవర్ధన్‌రెడ్డిలు మాట్లాడుతూ రెండు వ్యవసాయ సీజన్లు ముగుస్తున్నా రైతులకు పెట్టుబడి సాయం అందక, పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరలు లేక అన్నదాతలు అవేదన చెందుతున్నా ఈకూటమి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడ లేదని ఆరోపిం చారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామిలు అమలు చేయాలని, ధాన్యానికి కనీస మద్దతు ధర ఇవ్వాలని, తడిసిన రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఉచిత పంటల భీమా పునరుద్దరిం చాలని, రైతులపై అదనపు భారం మోపే చర్యలను మానుకోవాలనే డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యా లయంలో వినతిపత్రం అంద జేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చెరుకుల పాడు ప్రదీప్‌రెడ్డి, కోట్ల చక్రపాణిరెడ్డి, మంత్రాలయం ప్రదీప్‌రెడ్డి, పత్తికొండ వైఎస్సార్‌సీపీ నాయ కులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నేనే అధికారిని ఎవరిమాట వినను... నేను చెప్పిందే చట్టం...!?

: ఆత్మకూరు మీడియాపై కొత్త ఆంక్షలు

: నాకు రాజకీయ నాయకుల అండదండలు పుష్కలం

: నన్ను ప్రశ్నిస్తే ఎవరిపైనైన కేసులు తప్పవు

: విధి నిర్వహణలో ప్రజలపై మాటలతో కసుబుసు అంటున్న ఆ అధికారిని

**ఆత్మకూరు, డిసెంబర్13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు ప్రజా సమస్యలపై సమన్వయంతో పనిచేసే విదంగా పరిపాలన కొనసాగించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు చెబుతున్న మాటలు మనం పత్రిక



ప్రకటనలో చూస్తునే ఉన్నాము. శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పురపాలక సంఘంలో నేనే అధికారిని నేను ఎవరి మాట వినను.. నేను అధికారిని నన్ను ప్రశ్నించే దమ్ము ఆత్మకూరు మీడియాకు లేదంటూ ఆ అధికారిని ఆంక్షలు పెట్టడం పలువురు ముక్కున వ్రేలు వేసుకుంటున్నారు. హుందగా అధికారంలో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులే ఉదయం నుంచి రాత్రి వరకు అధికారులకు ప్రజాప్రతినిధులకు, ప్రజలకు వారదులుగా పనిచేస్తున్న మీడియాను చిన్నచూపు చూస్తు రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయంటు ప్రశ్నించిన వారిని బెదరింపులకు గురి చేస్తున్న తీరుపై ఏకంగా మీడియా సంఘాలు ప్రతినిధులు అగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం గడిచిన 6నెలలో ఎన్‌డిఏ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ కార్యాలయాలో పనిచేసే ఆయా శాఖల ఉద్యోగులు తమకు కావాల్సిన ప్రాంతాలకు సాదారణ బదిలీలు జరిగిన విషయం అందరికి తెలసిందే. ప్రజా శ్రేయోస్సు కోసం పాటుపడే ప్రభుత్వ అధికారులు పనులు చేసే విదంగా ప్రజలకు అందుబాటులో ఉండి జిల్లా అధికారుల దృష్టికి ఆ సమస్యలు రాకుండా అక్కడే పరిష్కరించాలని ఉన్నతాధికారులు చెప్పిన కొందరిలో ఎలాంటి మార్పులు రావడం లేదు. ఇష్టరాజ్యంగా అధికారం అడ్డుపెట్టుకోని మీడియాపై ఎన్నడు లేదని విదంగా కొత్త కొత్త ఆంక్షలు పెట్టి చివరకు నేను చెప్పిందే చట్టం నేను ఇచ్చేది న్యాయం అంటూ ఆ అధికారిని చేస్తున్న మాటలపై గ్రామీణ ప్రాంత మహిళలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైన్నప్పటికి రాజ్యాంగంలో పోర్త్‌ఎస్టేట్ రంగం నాల్గో స్థంభంగా గుర్తింపు పొందిన మీడియా రంగంను బెదరించే స్థాయికి వచ్చిన ఆ అధికారిని చివరకు ప్రజా సమస్యలు ఆ అధికారిని దృష్టికి తీసుకెళ్లితే తీట్ల పురాణాలతో బహిరంగంగానే చెప్పడంతో ఆత్మకూరు పట్టణంలో హాట్ టాఫిక్‌గా మారింది. ప్రజలకు అధికారులకు వారదులుగా పనిచేస్తున్న మీడియా ప్రతినిధులను ఘోరంగా అవమానపాలు చేస్తూ చివరకు నాకు అధికార పార్టీ నేతలు అండదండలు ఉన్నాయని ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్న ఆ అధికారినిపై చర్యలు తీసుకుంటారా లేక అలాగే వదిలి వేస్తారా అనే విషయంపై వేచి చూద్దాం.

## అప్పుల బాధ తళలేక.. రైతు ఆత్మహత్య

**గోనెగండ్ల డిసెంబరు 13 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన గోనెగండ్లలోని కురువ వీదిలో శుక్రవారం మధ్యహ్నం అప్పుల బాధ తాళలేక కురువ రంగముని (40) అనే రైతు ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ గంగాధర్ తెలిపారు. పోలీసులకు భార్య నాగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు. వారు తెలిపిన సమాచారం మేరకు రంగముని భార్య నాగమ్మ ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. నాలుగు ఎకరాల భూమి కూడా ఉంది. తనకు ఉన్న నాలుగు ఎకరాల భూమిలో పంటలు వేసుకుంటు జీవనం సాగించేవారు. అయితే పిల్లలు పెద్దవారు అవుతున్నారు. జీవనంకు ఇబ్బందిగా ఉంటుంది కావున మరింత పోలంలో సేద్యం చేసుకోవాలనే కోరికతో గోనెగండ్లలోని ఇతర రైతులు దగ్గర 12 ఎకరాలు కౌలుకు పొలం తీసుకుని పంటలు సాగు చేసేవాడు. గత మూడేళ్లుగా తన సోంత భూమి నాలుగు ఎకరాలు, కౌలుకు తీసుకున్న భూమి 12 ఎకరాలలో పంటల సాగు చేసేవాడు. అయితే విధి వక్రీకరించింది.



రంగముని పంటలు సాగు చేసిన ప్రతి ఏడాది పంట నష్టం వచ్చింది. పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి వచ్చేవి కాదు. మరో పంటకు కొంత అప్పులు చేసి పెట్టు బడులు పెట్టెవాడు. అసలు వడ్డి ప్రతి ఏడాది పెరగడం ప్రారంభిమైంది. దీనికి తోడు ఈ ఏడాది 8 ఎకరాలలో మిరప, నాలుగు ఎకరాలలో ఉల్లి, మరో నాలుగు ఎకరాలలో వేరుశనగ పంటలు సాగు చేశాడు. అయితే మిరప పంటకు వైరస్ సోకడంతో పంట పూర్తిగా దెబ్బతిన్నది, ఉల్లి, వేరుశనగ పంటలు సరిగా పండలేదు. గత మూడేళ్లుగా చేసిన అప్పులకు అసలు వడ్డీలు కలసి దాదాపు రూ. 15 నుంచి రూ. 25 లక్షల వరకు అప్పు అయింది. అప్పులు ఇచ్చిన వారు వడ్డీ, అసలు కట్టాలని ఒత్తిడి చేయడం మొదలు పెట్టారు. దీంతో ఇంత అప్పు ఏలా తీర్చాలి దేవుడు అంటు ప్రతి రోజు ఇంట్లో కుటుంబసభ్యుల దగ్గర బాధపడేవాడు. తీవ్ర మనోవేదనకు గురవుతుండేవాడు. ఈ బతుకు బతికే కంటే చచ్చేది మంచిది అంటు మనోవేదనకు గురయ్యేవాడు, అయితే శుక్రవారం రంగముని ఎమ్మిగనూరులో వేరుశనగ పంటను అమ్మేందుకు వెళ్లాడు, అయితే అక్కడ పంటకు గిట్టుబాటు ధర పలకక పోవడంతో ఇక చేసిన అప్పులకు వడ్డీకూడా కట్టలేనని భయపడ్డాడు. ఇంటి దగ్గర ఉన్న భార్య నాగమ్మ పెద్దకుమారుడు లోకేష్‌లు పొలం పనులకు వెళ్లారు. ఇంటి దగ్గర కూతురు రంగవేణి మాత్రమే ఉంది. అయితే మధ్యహ్నం ఎమ్మిగనూరు నుంచి రంగముని ఇంటి వచ్చాడు. ఇంట్లో ఉన్న కూతురు కిరాణం దుకాణంకు వెళ్లింది. ఇక ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఇంటి పైకప్పుకు ఉరివేసుకొని రంగముని ఆత్మహత్య చేసుకున్నాడు. కిరాణం నుంచిఇంటి వచ్చిన కూతరు తన తండ్రి ఇంట్లో ఉరివేసుకొవడాన్ని చూసి కేకలు వేసింది. దీంతో వీదిలోని వారు అక్కడికి చేరుకొని హుటాహుటిని గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స చేసుకొని మెరుగైన వైద్యం కోసం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడికి వెళ్లాగా వైద్యులు పరీక్షించి రంగముని మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య నాగమ్మ, కుమారుడు లోకేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మాజీ ఎంపి బుట్టా రేణుకను కలిసిన వైసిపి మండల కన్వినర్

**హొళగుంద, డిసెంబరు 13, ప్రభాతవార్త**

హొళగుంద వైసిపి మండల కన్వినర్ షఫీవుల్లా, యువనేత ఎస్‌కె గిరి, నాయకులు శేషప్పలు మాజీ ఎంపి బుట్టా రేణుకను కర్నూలులో మర్యాద పూర్వకంగా కలిసి తమ మండలంలోని సమస్యలను వివరించారు. జిల్లాలో మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్‌రెడ్డి ఆద్వర్యంలో ఎమ్మెల్యే విరుపాక్షి ఆదేశాల మేరకు కర్నూలులో జరుగుతున్న అన్నదాతలకు అండగా అనే కార్యక్రమానికి హొళగుంద నుండి వైసిపి నాయకులు భారీగా పాల్గొన్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతుభరోసా, ఇన్‌పుట్ సబ్సీడీ, ఇన్సూరెన్స్, రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వనందుకు కర్నూలులోని కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హొళగుంద మండల కన్వినర్ షఫీవుల్లా తరుపున జడ్‌పిటిసి, ఎంపిపి, వైస్ ఎంపిపిలు,



ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా సూపర్‌సిక్స్ హామీలను అమలు చేయకుండ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ. 20వేలు ఇస్తామని చెప్పి రైతులను చంద్రబాబు మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మంజునాయక్, సిద్దప్ప, ఈరన్న, హఫీజ్, ఇమాన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముసురేసింది..!

- విడతల వారీగా కురుస్తున్న జల్లులు..
- జల్లులకు తోడు ఈదురు గాలులు..
- చలితో వణుకుతున్న జనం..
- మరో మూడు రోజులు ఇదే పరిస్థితి అంటున్న వాతావరణ శాఖ..



**కోసిగి, డిసెంబరు 13, ప్రభాతవార్త** బంగాళఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావం రాష్ట్రంపై తీవ్రంగానే ఉంది. దీంతో జిల్లా వ్యాప్తంగా మబ్బులు పట్టి ముసురేసింది.. దీంతో వంతుల వారీగా మోస్తరు జల్లులు కురుస్తున్నాయి.. దీనికి తోడు వీస్తున్న ఈదుర గాలులతో వాతావరణం మరింత చల్లగా మారింది.. ఇప్పటికే పలు చోట్ల వర్షాలు పడుతుండడంతో పాటు మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సమాచారం.. ఈ వ్యత్యాస వాతావరణాన్ని తట్టుకోలేక చాలా మంది అనారోగ్యంగా బాధ పడుతున్నారు.. చిన్నారులు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని డాక్టర్లు సూచిస్తున్నారు.. ముఖ్యంగా అన్ని జాగ్రత్తలు తీసుకుని బయటకు వస్తున్నారు.. తప్పనిసరి పరిస్థితుల్లో తప్పా బయటకు రావడం లేదు.. చిన్నపిల్లలు, వృద్ధుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. జిల్లా అంతటా ముసురు కురిసింది.. అన్ని చోట్ల జల్లులు పడుతూనే ఉన్నాయి.. ఈ జల్లులు కురుస్తున్న నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు.. చాలా ప్రాంతాల్లో వరి కోతలు జోరుగా కొనసాగుతున్నాయి.. చినుకులు పడటంతో ధాన్యం తడిసిపోసి తీవ్రంగా నష్టం వాటిల్లుతోంది.. కొందరు రైతులు రోడ్లపై ధాన్యం ఆరబెడుతున్నారు.. ముసురేస్తుండడంతో ధాన్యం తడిసిపోతోంది.. మరో రెండు రోజుల పాటు రైతులకు ఇబ్బందులు తప్పేటట్లు లేవు..ఏదీ ఏమైనా అతివృష్టితో రైతాంగం అతాలాకు తలం అవుతోంది..

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన కౌశిక్ కుమార్ దంపతులు



**తుగ్గలి, డిసెంబరు 13, ప్రభాతవార్త**

గుంటూరు జిల్లా మంగళగిరి టిడిపి పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆ పార్టీ వీరశైవ లింగాయత్ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు బాదాడ కౌశిక్ కుమార్ దంపతులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. వీరశైవ లింగాయతులకు కేంద్రంలో ఓబీసీ కొరకు అసెంబ్లీలో తీర్మాణం చేయాలని వివరించడం జరిగిందన్నారు. అలాగే ఎన్నికల్లో లింగాయతులకు ఇచ్చిన హామీలను కోరడం జరిగిందన్నారు. లింగాయత్‌లకు సంబంధించిన పలు డిమాండ్లతో కూడిన వినతిని అందచేయడం జరిగిందన్నారు.

## అన్నదాతకు అండగా.. భారీ ర్యాలీ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** దివంగత ముఖ్యమంత్రి డాక్టరు వైయస్ రాజశేఖరరెడ్డి అధికారములోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వర్షాలు కురిసి పంటలు పండాయని రాష్ట్ర సస్యశ్యామలంగా మారిందన్నారు. ఈ టిడిపి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తానిన అలాగే రైతులకు రూ 20వేలు అర్థిక సహాయం అందిస్తానని మాయమాటలు చెప్పి ఎన్నికలో ఓట్లను దండుకోని అధికారములోకి వచ్చిన తర్వాత రైతులను ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు. టిడిపి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను ఎప్పటికప్పుడు ఉండగడుతూ రైతు సోదరులకు అండగా పోరాటాలు చేస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఎప్పడు టిడిపి పాలన ఉన్నా కూడా రైతులకు వ్యతిరేకమే అని అన్నారు.ఈ అరు నెలల టిడిపి పాలనలో రైతులు పండించిన వరి దాన్యానికి కనీస మద్దత్తు ధర కల్పించకుండా విస్మరించడముతో రైతులు పంట సాగు కోసం చేసిన ఖర్చు కూడా వచ్చే పరిస్థితి లేదని దిగుబడులను తక్కువ ధరలను అమ్మల్సిన సరిస్థితి నెలకొన్నదన్నారు.ఈవిదముగా రైతులు తీవ్రంగా నష్టమపోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత వ్వంలో రైతుల సంక్షేమం కోసం 50లక్షల మంది రైతులకు ఏడాది 1200కోట్ల రూపాయలు ఉచిత భీమా పథకాన్ని అమలు చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి దక్కిందన్నారు.అలాగే ఉద్యానవన పంటలకు సంబందించి వత్తనాల కొనుగోలుల్లో వైసిపి ప్రభుత్వం 40శాతమువరకు సబ్సిడీ అందించారని గుర్తు చేశారు. అయితే నేడు టిడిపి ప్రభుత్వంలో కనీసం 25శాతము వరకు సబ్సిడీ అందించే పరిస్థితి లేదని విమర్శించారు.ఎన్నికల ముందు ప్రజలను అమాయకులను చేసి సూపర్ సిక్స్‌పథకాలని చెబుతూ మోసం చేశారని వ్యవసాయానికి బర్జెట్‌లో సరైన కేటాయింపులు కల్పించలేదన్నారు. టిడిపి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రైతులరను అర్థికంగా అదుకుంటామని చెప్పి నేడు అ ఊపే లేదని అన్నారు. రైతులను మోసం చేసి అదికారములోకి వచ్చారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం ఎల్లప్పుడు రైతుల పక్షాన నిలబడుతుందని అదికారములో ఉన్న ప్రభుత్వానికి రైతులను అదుకోవాలని బాద్యతలు గుర్తు చేస్తూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిస్కారించాలని కోరుతూ అన్నికేంద్రాలలో జిల్లా కలెక్టర్లకు వినతి పత్రం అందచేయడము జరిగిందన్నారు. వైసిపి పార్టి రైతులకు న్యాయం చేసే వరకు పోరాటము సాగిస్తూనే ఉంటుందని ప్రతిపక్షపాత్ర సోషిస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వంలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పక నేరవేర్చారని గుర్తు చేశారు. చంద్రబాబునాయుడుప్రజలవద్దకు వచ్చి గొంతెమ్మ కోరికలను చెప్పి హామీలను గుప్పించి సూపర్ సిక్స్ అనే పథకకాలను చెప్పి ఓట్లను దండుకున్నారని నేటికి వాటిని ఎక్కడ నెరవేర్చిన పరిపస్థితి లేదన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి అనుకోని పరిస్థితిలో రైతులకు నష్టం జరిగిన రైతులను అ ర్థికంగా అదుకోవాలని విత్తనాలను ఎరువులను రైతులకు సమృద్ధిగా అందించి సబ్సిడీ ఇవ్వాలని ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని రైతులకు ఏడాదికి రూ 20వేల ఇస్తామరని చెప్పిన హామీని అమలు చేయాలని వారు డిమాండు చేశారు.

## విలేకర్లపై దాడులు హేయమైన చర్య..!

**ఆదోని,డిసెంబరు 13,ప్రభాతవార్త**

విలేకర్లపై దాడులు హేయమైన చర్య అని ఏపిడబ్ల్యుజెఎఫ్ గౌరవ అధ్యక్షులు నాగరాజు అన్నారు. విలేకర్లపై దాడులను నిరసిస్తూ శుక్రవారం ఏపిడబ్ల్యుజెఎఫ్ ఆద్వర్యంలో ప్రింట్ అండ్ ఎల క్ట్రానిక్ మీడియా విలేకర్లు సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం,వేముల మండల కేంద్రంలో నీటి సంఘాల ఎన్నికల కవరేజ్‌కు వెళ్లిన సాక్షి టివి రిపోర్టర్ శ్రీనివాస్,కెమెరామెన్ రాము,సాక్షి పత్రిక విలేకరి రాజారెడ్డిలపై ఎన్‌డిఏ(టిడిపి) కూటమి నాయకులు దాడికి పాల్పడడం దారుణమన్నారు. విలేకర్లపై దాడులకు పాల్పడిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బసవరాజు,ప్రధాన కార్యదర్శి మునెప్ప,మల్లికార్జున,ఉపాధ్యక్షులు విజయ్,మురళీ,యూనియన్ రామచంద్ర, సుంకన్న,సభ్యులు రఘునాథ్‌రెడ్డి,భీమా,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ,కార్యదర్శిలపై ఎం.పి.డి.ఓ. ఆగ్రహం

**నందికొట్కూరు,డిసెంబర్ 13,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి కోసం రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభయాన్ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణా తరగతులకు సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శిలు సమయపాలన పాటించకుండా రావడంపై మండల అభివృద్ధి అధికారి సుబ్రమణ్యం శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన శిక్షణా తరగతులలో చేపట్టాల్సిన అభివృద్ధిపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శిలు, మండల లెవల్ అధికారులు హాజరయ్యారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికే సదస్సులు

**వెల్దుర్తి,డిసెంబర్13,ప్రభతవార్త**

రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ అన్నారు.మండలంలోని కలుగోట్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ మాట్లాడుతూ అడంగల్,వన్‌బి,భూ తగాదాల సమస్యలను మీ గ్రామంలోనే అధికారులతో పరిష్కరించుకోవచ్చన్నారు.ఈ సదస్సులకు రైతులు హాజరై భూమి సమస్యలన్నింటిని పరిష్కరించుకోవాలని సూచించారు.భూమి సమస్యలపై రైతుల నుంచి ధరఖాస్తులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ, సర్వేయర్ హేమంత్‌రెడ్డి,విఆర్వోలు,సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## చదరంగం బాలల మనోవికాసానికి దోహదం చేస్తుంది

**-సినీ, టివి నటుడు సాయి కిరణ్**



**నంద్యాల టెక్కె, డిసెంబర్ 13, ప్రభాతవార్తః** చదరంగం బాలల మనోవికాసానికి దోహదం చేస్తుందని సినీ, టివి నటుడు సాయి కిరణ్ పేర్కొన్నారు. ఆంధ్రచెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల చెస్ అసోసియేషన్ నిర్వహణలో నంద్యాల పట్టణం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద అడిటోరియంలో నిర్వహించిన రాష్ట్రసా ్థయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంటు ముగింపు ఉత్సవంలో సినీ, టివి నటుడు సాయి కిరణ్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. నంద్యాల జిల్లా సంఘం అధ్యక్షులు డా.జి రవికృష్ణ అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ఈకార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా.జి రామకృష్ణారెడ్డి, సినీ నటుడు సాయికిరణ్ ముఖ్య అతిధులుగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు, పతకాలు అందజేశారు.ఈ సందర్బంగా సాయి కిరణ్ మాట్లాడుతూ చదరంగం మనదేశంలోనే అవిర్బవించిందని క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన ద్వారా నైపుణ్యాన్ని పెంచుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలవడానికి బాలలకు, యువతకు మంచి అవకాశం ఉందన్నారు. 18 సంవత్సరాలు వయసులో దొమ్మరాజు గూకేష్ ప్రపంచ చాంఫి యన్‌గా భారతదేశం గరి ంచేస్థాయిలో విజయం సాధించారని అత్యంత చిన్నవయసులో ఈ ఘనత సాధించిన వ్యక్తిగా రికార్డు సృష్టించారని అతని స్పూర్తితో బాలలు చదరంగంలో ముందుకుసాగాలని కోరారు. సాయి కుమార్ సతీమణి స్రవంతి, లయన్స్‌క్లబ్ సభ్యులు సుధాకర్‌రెడ్డి, నిజాముద్దిన్, రమేష్, మామిళ్ల నాగరాజు, సోమేసుల నాగరాజు, ఆర్బిటర్ గోవింద్ జియర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపై రాజకీయ జోక్యం తగదు

**– గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు**

**ఆదోనిలీగల్, డిశంబర్13, ప్రభాతవార్త;**

రాజకీయ నాయకులు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీయవద్దంటూ గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ వారు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు సచివాలయ ఉద్యోగస్తులు నిరసన వ్యక్తం చేశరు. మా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల మనోభావాలు దెబ్బతీస్తూ మమ్మల్ని కించపరిస్తే సహించేది లేదన్నారు. అవసరమైతే అన్ని జిల్లాల ఉద్యోగులతో చర్చించి మా ఆత్మగౌరవం కాపాడుకోవడం కోసం రాష్ట్రవ్యాప్తంగా బారీ ఎత్తున నిరసన చేపడతామన్నారు. రాష్ట్రంలో విశాఖపట్నం నగర కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ వార్డు సచివాలయ ఉద్యోగులను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు గత ఐదు సంవత్సరాల నుంచి ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నామన్నారు. మా సచివాలయ ఉద్యోగులను ఉన్నత స్థాయిలో ప్రభుత్వం మరింత పటిష్టంగా ఉపయోగించుకోవాలన్నారు. విద్యావంతులైన మాకు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను కించపరుస్తూ కనీస మేము ఏం చేస్తున్నామనే అవగాహన లేనివారు గొప్ప రాజకీయ నాయకులు అని నిరూపించుకోవాలనే తపనతో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను కించపరిచేలా మాట్లాడుతున్న ఘటనలు తరచుగా జరగడం అత్యంత బాధాకరమంటూ ఆవేదన వ్యక్తం పరిచారు. ఇకపై రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు అండగా ఉంటామన్నారు. ఉద్యోగులకు ఎలాంటి అన్యాయం జరిగినా ఇక సహించేది లేదని స్పష్టం చేశరు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వేణుగోపాల్, వైస్ ప్రెసిడెంట్ వీరన్న, జనరల్ సెక్రటరీ వెంకప్ప, జాయింట్ సెక్రటరీ శ్రీమన్, వెంకటేష్, కిరణ్, నరసన్న, గోపాల్, సంధ్య, అంజినమ్మ, రామంజి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో సాగునీటి సంఘం ఎన్నికలు

**గడివేముల, డిశంబర్13, ప్రభాతవార్త;**

మండలంలో శనివారం సాగునీటి సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వెంకటరమణ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నాలుగు కేసీసీ మరియు ఒకటి కుందూ నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు జరుగుతున్నట్లు చెప్పారు. డబ్ల్యూయూఏ-10కు సంబంధించి గడివేముల జెడ్పీ పాఠశాల, డబ్ల్యూయూఏ-13కు సంబంధించి గడిగరేవుల జెడ్పీ పాఠశాల, డబ్ల్యూయూఏ-14కు సంబంధించి కోరటమద్ది సచివాలయం, డబ్ల్యూయూఏ-15కు సంబంధించి కరిమద్దెల జెడ్పీ పాఠశాల, కుందూకు సంబంధించి గడిగరేవుల సచివాలయంలో ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయకట్టు రైతులు ఉదయం 8 గంటల నుంచి పాల్గొనాలని సూచించారు. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామగ్రిని సంబంధిత ఎన్నికల అధికారులకు అందజేయడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.

## సీసీ రోడ్డు పనులకు భూమి పూజ..

**:-పనులు ప్రారంభించిన వైసీపీ జిల్లా కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి..**

**భూంపల్లి(కోసిగి), డిసెంబరు 13, ప్రభాతవార్త**

మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి సహకారంతో శుక్రవారం జిల్లా వైసీపీ కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.మండల పరిధిలోని పెద్దభూంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగవేణి అధ్యక్షతన గ్రామ పెద్దలు గట్టు భీముడుతో కలసి మురళీమోహన్‌రెడ్డిసీసీ రోడ్ల పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు..జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా గ్రామంలో సుమూరు రూ.పది లక్షలతో ఈ పనులను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.. అలాగే ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి సహకారంతో మండలంలోని వందగల్లు,చిన్నభూంపల్లి, జంపాపురం, అగసనూరు గ్రామాలలో జాతీయ ఉపాధి హామి పథకం నిదుల ద్వారా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో చూడి బసిరెడ్డి, లక్ష్మిరెడ్డి, సామేల్, ఫీల్డ్ అసిస్టెంట్లు అంజి, తదితరులు పాల్గొన్నారు..

## 17 నుంచి ఆధార్ అప్‌డేట్‌కై స్పెషల్ డ్రైవ్

**గడివేముల, డిశంబర్13, ప్రభాతవార్త;** మండలంలో ఆధార్ అప్‌డేట్ కోసం స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు ఎంపీడీఓ వాసుదేవగుప్త తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఈ ఆధార్ అప్‌డేషన్ స్పెసల్ డ్రైవ్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 2010 నుంచి 2016 వరకు ఆధార్ కార్డులను ఎలాంటి ఆధారాలు లేకుండా జారీ చేశారని, అలాంటి ఆధార్ కార్డులకు డాక్యుమెంట్లను అప్‌డేట్ కచ్చితంగా చేసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆధార్‌కార్డు రద్దు కావడమేగాకుండా వీరికి వచ్చేటువంటి ప్రభుత్వ పథకాలన్నీ రద్దు కాబడతాయన్నారు. బ్యాంకు లావాదేవీలు కూడా నిలిపివేయబడతాయన్నారు. డాక్యుమెంట్లు అప్లికేషన్ చేయించుకోవడానికై మీ వద్ద ఉన్న ఒరిజినల్ ఓటర్ కార్డు గానీ, బ్యాంకు పాసు పుస్తకం కానీ, డ్రైవింగ్ లైసెన్సు గానీ, రేషన్ కార్డు కానీ కచ్చితంగా తీసుకురి జత పరచాల్సి ఉంటుందన్నారు. ఇంటి నంబర్‌లో మార్పు గానీ, చిరునామాలు మార్పు గానీ, కర్నూలు జిల్లా నుంచి నంద్యాల జిల్లాగా కూడా ఇందులోనే మార్పు చేసుకోవచ్చన్నారు. ఈసారి ట్రైబల్ ఏరియాలో స్కూల్ విద్యార్థులకు, అంగనన్‌ఆడీలో చదువుతున్న పిల్లలకు, అనాథ పిల్లలకు వంద వాతం ఆధార్ ఎన్‌రోల్ మెంట్, అప్‌డేట్ చేసుకోవచ్చన్నారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆధార్ కార్డులో చేర్పులు, మార్పులకై కేవలం రూ.50 మాత్రమే రుసుము వసూలు చేస్తారని చెప్పారు.

## ఉద్యోగులు మానసికంగా ఆందోళన చెందకండి



**గడివేముల, డిశంబర్13, ప్రభాతవార్త;** గడివేముల సమీపంలో ఉన్న జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ సంస్థలో శాంతిరామ్ జనరల్ ఆస్పత్రి, మెడికల్ కాలేజ్ వారు ప్రముఖ మానసిక వ్యాధుల వైద్యురాలు ఓంకారం సింధుజ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ యూనిట్ హెడ్ నవనీత్ చౌహాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మీ ఉద్యోగ స్థలంలో మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, మానసిక ఆరోగ్యానికి అవగాహన పెంచడం, ఉద్యోగుల సంక్షేమాన్ని ప్రోత్సహించడం చాలా అవసరమని వైద్యాధికారిణి ఓంకారం సింధుజ తెలిపారు. ఉద్యోగ చేసేచోట ఆందోళన, నిరుత్సాహం వంటి సమస్యలు అనేక మంది ఉద్యోగులను ప్రభావితం చేస్తాయన్నారు. ఉద్యోగ స్థలంలో మానసిక ఆరోగ్యానికి సంబంధించి ఆందోళన చెందరాదన్నారు. ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలను పక్కన పెట్టడం కాదు, వాటిని గుర్తించడం ముఖ్యమన్నారు. మానసిక ఆరోగ్య సేవలు అందుబాటులో ఉన్నాయనే విషయాన్ని గుర్తించాలన్నారు. మీరు ఏ స్థితిలో ఉన్నా మీ మానసిక ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్క్రకమంలో పీఆర్‌ఓలు డి.కిషోర్‌బాబు, వై.విరమణలు పాల్గొన్నారు.

## ముగిసిన రెండోవరోజు శిక్షణ కార్యక్రమం



**చాగలమర్రి, డిసెంబర్ 13, ప్రభాతవార్తః** స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో సుస్థిర అభివృద్ధిపై రెండు రోజుల పాటు జరిగిన శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఈశిక్షణ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మండలశాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించుకోవడం జరిగింది. అభివృద్ధి ప్రణాళికలు సిద్దం చేసుకోవడానికి ప్రభుత్వ అదేశాలతో పలు అంశాలను తెలుసుకున్నారు. పంచాయితీల అభివృద్దే ప్రభుత్వ ముందున్న లక్ష్యమని ప్రతి ఒక్కరు సహకరించుకొని వెళ్తు, హెల్త్ ఆంధ్రప్రదేశ్‌ను నిరి ్మంచుకోవడానికి ప్రతిఒక్కరు సహకరించుకోవాలని ఎంపీడిఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు బాలీశ్వర్‌రెడ్డి, లక్ష్మీదేవి, శ్రీలక్ష్మీ, అధికారులు ఏవో రంగనేతాజీ, మేజర్ గ్రామ పంచాయితీ పరిపాలన అధికారి తహశిర్ వుశేన్, ఏఈ షాజహాన్, ఏపీవో నిర్మల, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల, కార్యదర్శులు చిన్నబి , వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్య-ఏపియుడబ్ల్యూజె

**వెల్దుర్తి,డిసెంబర్13,ప్రభాతవార్త :** జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్య అని ఏపియుడబ్ల్యూజె నాయకులు అన్నారు.వెల్దుర్తి మండల ఏపియుడబ్లూ ్యజె మండల అధ్యక్షులు షేక్.అమీర్ అధ్యక్షతన స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి శుక్రవారం ఏపియుడబ్ల్యూజె పత్తికొండ నియోజకవర్గ కార్యదర్శి చంద్రశేఖర్‌రావు,మండల నాయకులు ఓమేంద్ర,రాజశేఖర్,దస్తు,అశోక్,అంజి,శేఖర్‌లతో కలిసి చేరుకున్నారు.పాత్రికేయులపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మకు వారు వినతిపత్రం అందించారు.ఈ సందర్బంగా జర్నలిస్టు సంఘం నాయకులు మాట్లాడుతూ కడపజిల్లా పులివెందులలో సాగునీటి ప్రాదేశిక వినియోగదారుల ఎన్నికల నేపథ్యంలో వార్తల సేకరణకు వెళ్లిన పాత్రికేయులపై కూటమి నాయకులు దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.పత్రిక స్వేచ్ఛను భంగం కలిగించేలా నేడు పాలకులు ఇలా దాడులకు దిగుతున్నారన్నారు.ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జర్నలిస్టులకు రక్షణ కల్పించే చట్టాలను తీసుకురావాలన్నారు.ఈ దాడులకు పాల్పడిన బాధ్యులపై ప్రభుత్వం,పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజె పత్తికొండ నియోజకవర్గ కార్యదర్శి చంద్రశేఖర్‌రావు,మండల అధ్యక్షులు షేక్.అమీర్,ప్రధాన కార్యదర్శి ఓమేంద్ర,సభ్యులు రాజశేఖర్,దస్తు,అశోక్,అంజి,శేఖర్,హరి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో రూ.65,230 రికవరీకి అదేశం

**-6 పనులపై త్రిసభ్య కమిటీ విచారణ**



**వెలుగోడు, డిసెంబర్ 13, ప్రభాతవార్తః** వెలుగోడు మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించిన ఉపాధి పనుల్లో 18వ విడత సామాజిక తనిఖీల్లో రూ.65,230లు దుర్వినియోగం అయినట్లు అవి రికవరీ చేయాలని పిడి జనార్థన్‌రావు అదేశించారు. శు క్రవారం ఎంపీడిఓ కార్యాలయ సమీపంలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో అయా గ్రామాల్లో ఉపాధి పనుల ద్వారా నిర్వహించిన పనులపై చర్చ నిర్వహించారు. వెలుగోడు పట్టణంలో సామాజిక తనిఖీ సిబ్బంది అరు పనులపై ఫీల్డ్‌కు వెళ్లకుండానే దుర్వినియోగం అయిందని నివేదికచదువుతుంటే ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది వాగ్వివాదానికి దిగడం జరిగింది. దీంతో పిడి ఆ అరు పనులపై త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలని అదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ మధుసూదన్‌రెడ్డి, డివిఓ బాలాజీ నాయక్, ఏవిఓ సిబారాణి, ఏపీడి అన్వరా బేగం, పిఆర్ ఏఈ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, ఏపీవో మల్లిఖార్జునప్ప, టిఏలు, అయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తాం

**చాగలమర్రి, డిసెంబర్ 13, ప్రభాతవార్తః**

కష్టించి పనిచేసే స్వర్ణకారుల అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తామని చాగలమర్రి స్వర్ణకారుల సంక్షేమ నూతన అద్యక్షుడిగా ఎన్నికైన డి గౌస్ బాష, ప్రధాన కార్యదర్శి ఎన్ గౌస్ బాషలు తెలిపారు. శుక్రవారం ఏపీ రాష్ట్ర స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ వ్యవహారాల ఇంచార్జ్ కర్రి వేణుమాదవ్‌ను రాష్ట్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మండల కమిటీలపై పలు సమస్యలపై చర్చించారు. చాగలమర్రి నూతన అధ్యక్షుడి డి గౌస్, ప్రధాన కార్యదర్శి ఎన్ గౌస్, నిజామత్‌ఖాన్, గౌస్ మోద్దీన్, వర్కింగ్ ప్రసిడెంట్ దాదాపీర్, అధికార ప్రతినిధి కె అబ్దుల్లా సహాయ కార్యదర్శి ఆర్ బావుద్దిన్‌లను శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. మండల కమిటీ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో జరగబోయే ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్రంలో వివిధ మండలాల స్వర్ణకారుల అధ్యక్షులకు, రాష్ట్ర కమిటీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ ప్రమాణస్వీకార కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో జరుగుతుందని వారు తెలిపారు.



## రాష్ట్రస్థాయి బేస్బాల్ కర్నూల్ జట్లు



**కర్నూల్ హాస్పిటల్ డిసెంబర్ 13 ప్రభాతవార్త**

ఈనెల 14/12/24 నుండి 16 12 24 వరకు రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలు గుంటూరు జిల్లా సత్తెనపల్లి లో జరుగుతాయి ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా క్రీడాల నుంచి బాయ్స్ మరియు గర్ల్స్ టీంలని రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని అధ్యక్షులు వై పరమేశ్వర్ రెడ్డి గారు మరియు కార్యదర్శి హర్షవర్ధన్ పేర్కొన్నారు ఈ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుంది అని అధ్యక్షులు మరియు పరమేశ్వర్ రెడ్డి గారు పేర్కొన్నారు

## అభివృద్ధి బాటలో చింతలపల్లి..



**మిడుతూరు డిసెంబర్ 12 ప్రభాతవార్త:** మండలంలోని చింతలపల్లి గ్రామం అభివృద్ధి బాటలో నడుస్తుందని టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ రెడ్డివారి వెంకటేశ్వర రెడ్డి అన్నారు. గ్రామంలో 35 లక్షల నిధులతో ఎస్సీ, బీసీ కాలనీలో సిసి రోడ్లు పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. నంద్యాల పార్లమెంటు టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయ సూర్య సహకారంతో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు పల్లె పండుగ వాతావరణం నెలకొందన్నారు. భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పల్లెల్లో అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనపడుతుందని, సంక్రాంతి పండుగకు గ్రామాలలో దాదాపు పల్లె పండుగ వాతావరణం నెలకొంటుందని ఆయన అన్నారు.

## నాటు సారా స్వాధీనం



**కర్నూలు డిసెంబర్ 13 ప్రభాతవార్త :** కర్నూలు టౌన్ బంగారుపేట నందు నాటుసారా స్థావరాల పైన దాడులు జరిపి, నాటు సారాయి తయారీకి సిద్ధము గా ఉన్న 2400 లీటర్ల బెల్లపు ఊటను, 35 లీటర్ ల నాటు సారాయిని ద్వంశం చేయడ మైనది మరియు బంగారుపేటకు చెందిన గోనెల నాగదుర్గా వద్ద 20 లీటర్ల నాటుసారాని స్వాదీనము చేసుకొని సదరు వ్యక్తి ని అదుపులోకి తెసుకొని కేసులు నమోదు చేసినట్టు కర్నూల్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్ తెలిపారు. ఈ దాడులలో కర్నూల్ స్టేషన్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్, ఎస్ఐ నవీన్ బాబు మరియు కర్నూలు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ .కృష్ణ, డీటీఎఫ్ ఇన్స్పెక్టర్ కర్నూల్ రాజేంద్ర ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పాత్రికేయులపై దాడులు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

**క్రిష్ణగిరి,డిసెంబర్13,ప్రభాతవార్త :** పాత్రికేయులపై దాడులు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని క్రిష్ణగిరి మండల పాత్రికేయులు తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం సమర్పించారు.వారు వినతి పత్రంలో జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య అన్నారు.కడప జిల్లాలోని వేముల మండలకేంద్రం లో నీటి సంఘాల ఎన్నికల కవరేజి వరకు వెళ్లిన పాత్రికేయునిపై దాడి చేయడం అనైతి కం అన్నారు.పోర్ట్ ఎస్టేట్ జర్నలిస్టులపై దాడులు చేయడం వాస్తవాలు వెలుగులోకి రాకుండ చేయడం అప్రజాస్వామ్యం అన్నారు.ఇటువంటి వారికి కఠినమైన శిక్షలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ.పి.డబ్యూ.జె మండల అధ్యక్షుడు రాజు,సభ్యులు సంజీవరెడ్డి,లక్ష్మినారయణ,నారయణ తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్,పెన్ను,పెన్సిళ్లు పంపిణీ

**హొళగుంద,డిసెంబరు 13,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన హొళగుందలోని స్థానిక ఎస్‌సి కాలనీలోని ఎంపిపి పాఠశాలలో జనసేన నాయకులు రాజశేఖర్,వెంకటేష్‌లు విద్యార్థులకు పెన్ను,పెన్సిల్,నోట్‌బుక్స్ అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎస్‌సి కాలనీలోని ఎంపిపి పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న పేద విద్యార్థుల ఇబ్బందులను తెలుసుకుని ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. అలాగే మండలంలోని అన్ని పాఠశాలల్లో పేద విద్యార్థులకు జనసేన పార్టీ తరుపున తమవంతుగా సహాయ,సహకారాలు అందిస్తామన్నారు.

## పొలంలో విద్యుత్ స్టాటర్, తీగ మాయం



**కొత్తపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్తః** మండలంలోని ఎదురుపాడు గ్రామంలోని తిమ్మరాజు కుంటు చెరువు సమీపంలోని భాస్కర్‌రెడ్డి పొలంలో బావి వద్ద విద్యుత్ తీగ, స్టాటర్‌ను గురువారం రాత్రి గుర్తుతెలియని దొంగలు దొంగలించారు. నీటి సరఫరా అయ్యేమోటార్ వైరును కత్తిరించి రూ.10 వేల విలువ చేసే తీగ, స్టాటర్ దొంగలించారని బాధితుడు వాపోయారు. పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామ పొలాల్లో గతంలో మోటార్ల వద్ద విద్యుత్ తీగలను కత్తిరించి దొంగలించారని పోలీసులు పొలాల్లో మోటార్లపై జరగుతున్న దొంగతనాలపై దృష్టిసారించాలని రైతులు కోరుతున్నారు.

## రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోండి

**క్రిష్ణగిరి,డిసెంబర్13,ప్రభాతవార్త :** రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ చంద్ర శేఖర్ అన్నారు.శుక్రవారం మండల పరిదిలోని లక్కసాగరం గ్రామంలో రెవెన్యూ సదస్సు లను నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో రైతులు తమ పొలాలు,సరిహద్దులు ఆన్‌లైన్ సమస్యలు,భూతగదాలు ఉంటే తెలియజేయాలన్నారు.దరఖాస్తులు పరిశీలిస్తే చట్టప్రకారం నిబంధనల ప్రకారం ఉన్న వాటిని వెంటనే పరిష్కరిస్తా మన్నారు.భర్త మరణించి ఉంటే బార్య పేరిట పొలంను ఆన్‌లైన్‌లో ఎక్కించి వారికి పట్టా పాసు పుస్తకాలను అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఓ నారయణ,రెవెన్యూ సిబ్బంది పాల్గోన్నారు.

## గ్రామాల్లో సుస్థిర అభివద్ధి సాధించాలి




**కొత్తపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్తః** కొత్తపల్లి పక్క ప్రణాళికతో గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని స్టేట్ అబ్జర్వర్ వెంకటరత్నం అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడిఓ కార్యాలయ సమావేశ భవనం నందు ఎంపీడిఓ మేరీ అధ్యక్షతన జరిగిన గ్రామాభివృద్ధి ప్రణాళిక కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం రెండవ రోజు నిర్వహించారు. ఈసందర భ్ంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి జరగాలంటే గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు, అభివృద్ధి పనులకు అవసరమైన ప్రణాళిక ఎంతో అవసరమన్నారు. ఎక్కడ ఏ అవసరత తెలియకపోతే ప్రణాళిక సిద్దం చేసుకోలేకపోతే గ్రామాల అభివృద్ధి కావాల్సిన అవసరమైన ప్రణాళికలు అధికారులు, సంబంధిత ప్రజాప్రతినిధులతో కలిసి తయారుచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం పుల్లయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ జుబేర్, పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## భూ వివాదాల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులు

**కొత్తపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్తః**

భూ వివాదాల పరిష్కారానికి రెవిన్యూసదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ ఉమా రాణి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముసలి మడుగు గ్రామంలో సర్పంచ్ జమిలా బీ అధ్వర్యంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈసందర భ్ంగా వారు మాట్లాడుతూ రెవిన్యూసదస్సులు చేపట్టి గ్రామాల్లో ఎక్కడెక్కడ భూ సమస్యలు ఉన్నాయో తెలుసుకొని వాటిని పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా నలుగురు రైతుల నుండి ఎఫ్‌లైన్ సమస్యపై ధరకాస్తులు వచ్చాయన్నారు. వెంటనే వాటిని పరిష్కరిస్తామన్నారు. రెవినూ ్యసదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## అందుబాటులోకి షోరూమ్‌లు రావడం హర్షణీయం

**నంద్యాల హాస్పటల్,డిసెంబర్ 13,ప్రభాతవార్త:** పట్టణంలో ప్రజలకు అందుబాటులోకి విరివిగా బైక్ షోరూమ్‌లు రావడం హర్షణీయమని నంద్యాల జిల్లా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎం.డి.ఫిరోజ్ తెలిపారు. శుక్రవారం స్తానిక ప్రథమ నంది అర్చ్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన నయన్ ఆటోమోటివ్స్ యమహా బైక్ షోరూమ్‌ను నంద్యాల బ్రాంచిని ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు నాణ్యతతో కూడిన వాహనాలను ప్రజలకు అంధించాలని, అప్పుడే మంచి పేరు వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్ కసిరెడ్డి నాగప్రవీణ్‌రెడ్డి, జనరల్ మేనేజర్ సురేంద్ర, డిప్యూటి మేనేజర్ పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేసిన అధికారులు

- రహస్య పద్ధతిలో టీ.సీల ఎన్నిక
- మూజువాణి పద్ధతిలో సంఘం అధ్యక్షుల ఎంపిక
- సంఘాలను దక్కించుకునేందుకు పోటీ పడుతున్న నేతలు

**కోడుమూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**
నీటి పారుదల సౌకర్యాలు ఉన్న తుంగభద్ర దిగువ కాలువ, గాజులదిన్నె ప్రాజెక్టు ఆయకట్టు కాల్వలకు సంబంధించిన నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియకు శనివారం నీటి పారుదల అధికారులంతా ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేశారు. నీటి సంఘాల (డబ్ల్యుఎ) అధ్యక్షుల నియామకాల తరువాత ఈ నెల 17 లేదా 18వ తేదిన సబ్‌డివిజన్ స్థాయి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నియామకాలను నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. టీ.సీలుగా బరిలో దిగే అభ ్యర్థులకు ఉదయం 8.00 గంటలకు నామినేషన్ పత్రాలను అందజేస్తామని, ఆ తరువాత 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పోలింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని ఎన్నికల అధికారులు ప్రకటించారు. అందుకే టీ.సీలుగా పోటీ చేసే అభ్యర్థులంతా ఉదయమే ఆయా నీటి సంఘాల ఎన్నికల పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాల్సి ఉందని ఎన్నికల అధికారులు సూచించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ ఎన్నికలల్లో మెజార్టీ సంఘాల అధ్యక్ష స్థానాలను దక్కించుకునేందుకు తెలుగుదేశం, వైకాపా పార్టీల నేతలు పావులు కదుపుతున్నారు.

నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ వివరాలు ఇలా ఉన్నాయి : గాజులదిన్నె ప్రాజెక్టు ( సంజీవయ్య సాగర్ ) కింద మొత్తం 12 నీటి సంఘాలు (డబ్ల్యు.ఎ) ఉన్నాయి. ఈ సంఘాల కింద మొత్తం 120 మంది టీ.సీలు ( ప్రాదేశిక నియోజకవర్గాలు) ఉంటారు. ఒక్కొక్క టీ.సీ కింద వంద నుంచి 150 మంది దాకా ఓటర్లు ఉంటారు. టీ.సీ మెంబర్లును రహస్య ఓటింగ్ ద్వారా ఎన్నుకుంటారు. ఒక్కొక్క నీటి సంఘానికి 12 మంది టీ.సీ మెంబర్లు కలిసి అధ్యక్షులను, ఉపాధ్యక్షులను ఎన్నుకోనున్నారు. ఈ ఎన్నిక ప్రక్రియ తరువాత సంఘం అధ్యక్షులను టీ.సీలుగా గెలుపొందిన సభ్యులు మూజువాణి పద్ధతిలో ఎన్నికకాబడుతారని అధికారులు వెల్లడించారు.

**12 నీటి సంఘాలకు నిర్వహించే పోలింగ్ స్టేషన్స్‌ల వివరాలు ఇలా ఉన్నాయి :**
గాజులదిన్నె ప్రాజెక్టులని కుడి, ఎడమ కాల్వల కింద ఉన్న నీటి సంఘాలల్లో మొదటగా 1వ నీటి సంఘం ఎన్నికలను గోనెగండ్ల మండలంలోని హెచ్.కైరవాడిలో ప్రభుత్వ పాఠశాల దగ్గర ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అదే విధంగా 2 వ నీటి సంఘంను కోడుమూరు జిల్లా పరిషత్ బాలుర పాఠశాలల్లో, 3వ నీటి సంఘంను ఒంటరిదిన్నె గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, 4వ నీటి సంఘంను తిప్పనూరు ప్రభుత్వ పాఠశాల, 5వ సంఘం ఎస్.లింగందిన్నె ఎన్నికలను గాజులదిన్నె ప్రాజెక్టు పరిధిలో నిర్వహిస్తున్నారు. అదే విధంగా 6 నీటి సంఘం కున్నూరుకు కూడా గాజులదిన్నె ప్రాజెక్టులో, 7వ నీటి సంఘం ముడుములగుర్తి ఎన్నికలను ప్రభుత్వ పాఠశాల, 8వ నీటి సంఘం ఎన్నికలను పోతుగల్లులో ప్రభుత్వ పాఠశాల, 9వ నీటి సంఘం మన్నెకుంటలో ప్రభుత్వ పాఠశాల, 10 వ నీటి సంఘం గోరంట్ల ఎన్నికలను కోడుమూరు ప్రభుత్వ బాలికల పాఠశాలల్లో, 11వ నీటి సంఘం ఎర్రదొడ్డి ఎన్నికలను ప్రభుత్వ పాఠశాలల్లో ,12వ నీటి సంఘం తొగిడ్చేడు ఎన్నికలను గ్రామ సచివాలయం దగ్గర ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**తుంగభద్ర దిగువ కాలువ కింద సంఘాల వివరాలు :**
తుంగభద్ర దిగువ కాలువ కోడుమూరు సబ్‌డివిజన్ కింద మొత్తం 16 నీటి సంఘాలు ఉన్నాయి. వీటి కింద కూడా ఒక్కొక్న నీటి సంఘానికి 12 టీ.సీలు ఉంటారు. టీ.సీలకు రహస్య ఓటింగ్ ద్వారా ఎన్నికైన టీ.సీ సభ్యులు నీటి సంఘం ప్రతినిధులను ఎన్నుకుంటారు. ఆ తరువాత ఎన్నికైన టీ.సీలు మూజువాణి పద్ధతిలో నీటి సంఘాల అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుంది. తుంగభద్ర దిగువ కాలువ కోడుమూరు సబ్‌డివిజన్ కింద ప్రారంభమయ్యే నీటి సంఘం కింద 43 వ నీటి సంఘం నుంచి 58వ నీటి సంఘం వరకు ఎన్నికలను నిర్వహిస్తున్నారు. ఈ సంఘాలకు జరిగే ఎన్నికల ప్రక్రియకు ఎన్నికల అధికారులుగా వెంకటేష్ నాయక్, రామాంజినేయులు, మోహన్‌రావు, సూర్యప్రకాష్, గంగరాజు, శ్రీనివాసరెడ్డి, వెంకటప్రసాద్, నాగరాజు, లక్ష్మీనారాయణ, లక్ష్మన్న, రామయ్య, హర్షవర్ధన్‌రెడ్డి, దుర్గాభవాని, శ్రీనివాసరెడ్డి, జి. రఘునాథ్, ఎ. ఆంజినేయులు వ్యవహరించనున్నారు.

# దుప్పి తల, కాలు స్వాదీనం చేసుకున్న అటవీశాఖ

**వన్యప్రానుల వేటగాళ్ల అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారణ : బైర్లూటి రేంజర్ కృష్ణప్రసాద్**





**ఆత్మకూరు, డిసెంబర్13, ప్రభాతవార్త:**
అడవికి సమీపంలోని గ్రామీణ ప్రాంతాలలో నేటికి వన్యప్రానుల వేట కొనసాగుతునే ఉంది. శుక్రవారం బైర్లూటి రేంజ్ పరిధిలోని ఓ గ్రామంలో ఇద్దరు అనుమానితులను ఆత్మకూరు వన్యప్రాని అటవీశాఖ అధికారులు అదుపులోకి తీసుకోని విచారణ ప్రారంభించారు. దుప్పి తల, కాళ్లు స్వాదీనం చేసుకోని ఇద్దరు అనుమానితులను అటవీశాఖ అధికారులు గుర్తించిన్నట్లు సమాచారం. బైర్లూటి రేంజ్ పరిధిలో ఓ సెక్షన్‌లో ఈ సంఘటన జరిగిన్నట్లు బైర్లూటి రేంజర్ కృష్ణప్రసాద్ విలేకరులకు తెలియజేశారు. త్వరలోనే పూర్తి విచారణ చేసి మీడియాకు మరింత సమాచారం అందించే విదంగా అటవీశాఖ అధికారులు విధులు నిర్వహిస్తున్నామన్నారు. బైర్లూటి రేంజ్ పరిధిలో అటవీశాఖ అధికారుల అనుమతులు లేకుండా అడవులోకి ప్రవేశించిన వన్యప్రానులను వేటాడిన వాటి మాంసం విక్రయాలు జరిపిన అటవీశాఖ హక్కుల చట్టాల ఉల్లంఘన క్రింద కేసులు నమోదు చేయక తప్పదని ఘాట్‌గా హెచ్చరించారు.

## కన్నడ సంభ్రమ కార్యక్రమంలో పాల్గొన్న పీఠాధిపతి

– ఘనంగా స్వాగతం పలికిన భక్తులు



**మంత్రాలయం, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్ర రాజధాని నగరమైన బెంగళూరులో నిర్వహించిన కన్నడ సంభ్రమ ప్రత్యేక కార్యక్రమంలో మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ముఖ్య అథితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర ప్రజలు, భక్తులు పీఠాధిపతికి ఘనంగా స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలనచేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పీఠాధిపతికి గెలువు కన్నడ, గెలయర సమితిబృంవారు పీఠాధిపతికి గురువందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీఠాధిపతిని రథోత ్సవంపై ఊరేగించారు. పీఠాధిపతి భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు. అనంతరం ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## అక్కిమి ప్రమిలమ్మ ఫౌండేషన్‌లో పాస్టర్లకు నూతన వస్త్రాలు పంపిణి



**కర్నూలు అర్బన్, డిసెంబర్ 13, ప్రభాతవార్తః**
కల్లూరు 37వ వార్డులోని స్టాంటన్ సెంటీనరీ బాప్టిస్టు చర్చి నందు కీ.శే. అక్కిమి ప్రమిలమ్మ పౌండేషన్ వ్యవస్థాపకులు అక్కిమి హనుమంతరెడ్డి ఆద్వర్యంలో పాస్టర్లకు నూతన వస్త్రాల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతితిగా విచ్చేసిన నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి చేతుల మీదుగా పాస్టర్లకు నూతన వస్త్రాలను పంపిణి చేశారు. అనంతరం సంఘస్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రమిలమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అక్కిమి హనుమంతరెడ్డి, చర్చ్ పాస్టర్లు సంఘస్తులు పాల్గొన్నారు.

## రెవెన్యూ రికార్డులు లేకుండా రెవెన్యూ సదస్సులు

**- రెవెన్యూ రికార్డు లేకపోతే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి**

**హొళగుంద, డిసెంబరు 13, ప్రభాతవార్త**
రెవెన్యూ రికార్డులు లేకుండా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని లింగంపల్లి గ్రామస్తులు అధికారులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించేటప్పుడు కార్యాలయం నుండి లింగంపల్లి సంబంధిత రికార్డులను తీసుకురాకుండ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం ఏమిటని గ్రామస్తులు గుడుదప్ప తదితరులు ప్రశ్నించారు. రెవెన్యూ రికార్డులు లేకుండ భూసమస్యలు ఎలా పరిష్కారమవుతాయన్నారు. గ్రామంలో దాదాపు భూ సమస్యలపై 10అర్జీలు, క్యాస్ట్, ఇన్‌కమ్ అర్జీలు 27 అందాయని అధికారులకు అందచేశామని మా గ్రామ రికార్డులు తీసుకురాకపోవడంతో సమస్యలు ఎలా పరిష్కరిస్తారన్నారు. అలాగే గ్రామంలో 346ఎ, 346బి, 347ఎ2, 347బి2సర్వేనంబర్లను గతంలో ఉన్న రెవెన్యూ అధికారులు డబ్బులు తీసుకుని నకిలీ పట్టాలను అనర్హులకు అందచేశారని అయితే గత మూడేళ్ల నుండి సమస్య పరిష్కరించాలని రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేదన్నారు. గతంలో తహశీల్దార్, ఆర్ఐ, వీఆర్ఓలు కలిసి అవినీతికి పాల్పడ్డారని కావున తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు గుడుదప్ప తహశీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, డిటి నిజాముద్దీన్, వీఆర్ఓ నాగరాజు, లక్ష్మీనారాయణరెడ్డి, సిద్దలింగ, బసవ, శేషగిరి, బలరాంరెడ్డి, రామాంజనేయులు, భీమా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# గ్రామ రెవెన్యూ సదస్సులతో రైతుల సమస్యలు పరిష్కారం

**: ఆత్మకూరు పట్టణంలో 14 రిసర్వే చేయాలంటూ వినతులు**
**: ఉన్నతాధికారుల ఆదేశాలతో రెవెన్యూ సమస్యలకు కృషి : ఆత్మకూరు తహశీల్దార్**





**ఆత్మకూరు, డిసెంబర్13, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం రైతు సమ్యలపై ఎంతో ప్రతిష్టానాత్మకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం హర్శించదగ విషయమని ఆత్మకూరు తహశీల్దార్ రత్నరాధిక పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని మార్కెట్‌యార్డులో గ్రామ రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. ముందుగా భూ సమస్యలు ఉన్న రైతులు ప్రజలు తహశీల్దార్ 14 వినతిపత్రాలు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తహశీల్దార్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజాకుమారి, జాయింట్ కలెక్టర్ ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారిణి నాగజ్యోతి ఆదేశాల మేరకు ఆత్మకూరు మండలంలో గ్రామాలలో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేసే విదంగా రెవెన్యూశాఖ విధులు నిర్వహిస్తుందని అన్నారు. ముఖ్యంగా రైతులకు సంబందించిన ఆన్‌లైన్ వివరాలు భూమి, రిసర్వేలు తదితర సమస్యలపై పరిష్కార మార్గం చూపే విదంగా వచ్చిన వినతులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కార మార్గం చూపిస్తామని అన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలను పరిష్కరించుకునే విదంగా రెవెన్యూ శాఖ అధికారుల దృష్టికి తీసుకరావాలని తెలియజేశారు. గ్రామాలలో జరిగే రెవెన్యూ సదస్సులకు త్వరలోనే పరిష్కారం చూపిస్తామని వివరించారు. ఆత్మకూరు పట్టణంలో జరిగిన రైతు సదస్సు కార్యక్రమాని విజయవంతంగా కొనసాగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల సర్వేర్ రాజశేఖర్, డిప్యూటి తహశీల్దార్, ఆర్‌బికే పట్టణ చైర్మన్ బైరాపురం మహెబుబ్‌బాషా, వీఆర్‌ఓలు సచివాలయ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గోన్నారు.

## మైనర్ విద్యార్థులు మోటార్ సైకిళ్లు నడపరాదు

– ట్రాఫిక్ నియమాలను ప్రతిఒక్కరూ పాటించాలి: ట్రాఫిక్ సీఐ



**ఆదోనిటౌన్, డిశంబర్13, ప్రభాతవార్త;**
18 యేళ్లలోపు మైనర్ విద్యార్థులు మోటార్ సైకిళ్లను నడపరాదని, నిబంధనలు ఉల్లంఘించి నడిపితే శిక్షార్హులవుతారని ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆదోని పట్టణంలోని నేషనల్ జూనియర్ కళాశాలలో ట్రాఫిక్‌పై అవగాహన సదస్సు మరియు రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా 18 సంవత్సరాల్లోపు విద్యారు ్థలు మోటార్ సైకిళ్ల నడపరాదని, అలాగే విద్యార్థులు ఎలాంటి ఈవ్‌టీజింగ్‌కు గానీ, ర్యాగింగ్‌కు గానీ, సైబర్ నేరాలు, గంజాయి, ఇతర మత్తు పానీయాలకు అలవాటు పడకుండా మంచి మార్గంలో నడిచి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాల అకస్మిక తనిఖీ



**పాములపాడు, డిసెంబర్ 13, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్‌రెడ్డి అకస్మిక తనిఖీ చేశారు. పదవతరగతి ప్రతి రోజు ఉదయం నిర్వహించే స్టడీ అవర్స్‌కు ఉపాధ్యాయులు హాజరుకాకపోవడం స్టడీ అవర్స్ నిర్వహించకపోవడంపై అగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్బంగా డిఈఓను స్వయంగా స్టడీ అవర్స్ నిర్వహించారు. అలాగే పాఠశాలకు కొంత మంది ఉపాధ్యాయులు అలస్యంగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు గోపాల్ ఎందుకు స్టడీ అవర్స్ నిర్వహించడం లేదని మెమో జారీచేశారు. అలస్యంగా వస్తున్న ఉపాధ్యాయులు సంజాయిషీ ఇవ్వాలని అదేశించారు. అనంతరం ఏపీ మోడల్ స్కూల్, కెజిబివి పాఠశాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్య క్రమంలో ఆయన మండల విద్యాధికారి బాలాజీ నాయక్, సుభాషిని దేవి, సిసి రామకృష్ణ, అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మైనార్టీల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం..!

**ఆదోని, డిసెంబరు 13, ప్రభాతవార్త**
ముస్లిం మైనార్టీల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమని రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి, గుంతకల్ మైనార్టీ అబ్జర్వర్ గడ్డా ఫకృద్దీన్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం ఇవ్వాలని ఆదేశించారని, కొత్త వక్ఫ్‌బోర్డు ఏర్పాటుకు ఉత్తర్వులు ఇచ్చారన్నారు. కలెక్టర్ల సదస్సులో రెండ్రోజుల క్రితం గురువారం మైనార్టీ సంక్షేమ శాఖపై సిఎం సమీక్ష జరపడం హర్షించదగ్గ విషయమన్నారు.



## అండాశయం కనిణతిని తొలగించిన శ్రీరామ వైద్య బృందం..!

**:- కడుపులో కణతి ఉండడంతో కడుపు నొప్పితో బాధపడుతున్న మహిళ**
**:- కణతిని తొలగించి శభాష్ అనిపించుకున్న శ్రీరామ వైద్య బృందం**



**పత్తికొండ, డిసెంబరు 13, ప్రభాతవార్త**
పత్తికొండ శ్రీరామ వైద్యశాల డాక్టర్ల బృందం ఆద్వర్యంలో మహిళ కడుపులో ఉన్న మూడున్నర కిలోల అండాశయం కణతి గడ్డను ఆపరేషన్ చేసి తొలగించడంలో శ్రీరామ వైద్యశాల డాక్టర్ల బృందం శభాష్ అనిపించుకుంది. శుక్రవారం మండల పరిధిలోని జూటూరు గ్రామానికి చెందిన వడ్డే శృతికి కడుపునొప్పి ఉందని తమ భర్త రామాంజనేయులు పత్తికొండ పట్టణంలో ఉన్న శ్రీరామ హాస్పిటల్‌కు తీసుకుని వెళ్లగా డాక్టర్లు మహిళ పేషెంట్‌కు స్కానింగ్‌తో పాటు వివిధ టెస్టులు చేయగా ఆమె కడుపులో దాదాపు మూడున్నర కిలోలు గల అండాశయం కణతి ఉందని



నిర్ధారణ చేయడంతో మహిళ దంపతులు భయబ్రాంతులకు గురయ్యారు. అయితే శ్రీరామ వైద్యశాల డాక్టర్ల బృందం డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవ కింద ఉచితంగా కొన్ని గంటలలోనే కణతి గడ్డను తొలగించడంతో అందరిని ఆశ్చర్యపరిచింది. అనంతరం శృతి భర్త రామాంజనేయులు, తల్లి రాజేశ్వరమ్మలు మాట్లాడుతూ మా అమ్మాయి కడుపులో ఉన్న గడ్డను తొలగించడంలో శ్రీరామ వైద్యులు బృందం ఎంతో కష్టపడిందని అంతేకాకుండ అప్పటికప్పుడు దూర ప్రాంతాలకు వెళ్లడానికి కూడా ఇబ్బందిగా ఉందని అలాంటిది స్థానికంగా ఆపరేషన్ చేసి గడ్డను తొలగించినందుకు ఎంతో ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. గతంలో మహిళలకు కడుపులో చిన్న చిన్న గడ్డలు ఉంటే కర్నూలు, ఆదోని, గుంతకల్లు దూర ప్రాంతాల్లో ఉన్న ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితి ఉండేదని ఇప్పుడు అలా కాకుండ పత్తికొండ పట్టణంలోనే శ్రీరామ హాస్పిటల్‌లో ఎలాంటివైనా సులభంగా ఆపరేషన్లు చేయడం వల్ల ప్రతిఒక్కరికి ఇబ్బందులు లేకుండ ఉందని హర్షం వ్యక్తం చేశారు. శ్రీరామ వైద్యశాల ఎండి నీలకంఠ మాట్లాడుతూ శ్రీరామ హాస్పిటల్‌లో డాక్టర్ ఎన్‌టిఆర్ ఉచిత వైద్య సేవలు 24గంటలు అందుబాటులో ఉండి ప్రజలకు, వైద్యులకు సేవలు అందిస్తుందని ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు.

## పొంచివున్న ప్రమాదం -రోడ్డుపై వాలిన మొద్దు



**చాగలమర్రి, డిసెంబర్ 13, ప్రభాతవార్తః**
స్థానిక ముత్యాలపాడు రస్తాలో ఓపెద్ద మాను రోడ్డుమీదకు వంగడంతో ఎక్కడ ఏ ప్రమాదం పొంచి వుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఆ రస్తా అహోబిలం, పాములేటయ్య పలు గ్రామాలకు నిత్యం రద్దీగా వాహనాలు అటు ఇటు వెళ్తుంటాయి. ఇక్కడ వ్యాపార సంస్థలు కూడ అధికంగా ఉండడంతో పలుగ్రామాల రైతులు అక్కడి నుండి వెళ్తుంటారు. ఒక పాత మిల్లు వద్ద పెద్దమాను చెట్టుకొమ ్మ ఎండి రోడ్డుమీదకు వాలి ఉండడంతో గాలికి ఎప్పుడు వీరిగిపడి ప్రమాదం సంభవిస్తుందోనని అక్కడి ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. కొంతకాలంగా ఈ కొమ్మ రోడ్డుమీదకు వంగి ఉన్న కూడ మిల్లుకు సంబంధించిన యజమానులు గానీ, అధికారులు గానీ ఏవరు గుర్తించకపోవడంతో ఆ సమస్య అలాగే ఉంది. ఏవరికి ఏ అపద కలుగకుండా యజమానులు, గ్రామ పంచాయితీ అధికారులు స్పందించి ఆ చెట్టును వెంటనే తీసివేయాలని పలువురు వాహనదారులు, రైతులు, చుట్టుపక్కల నివాసం ఉంటున్న ప్రజలు కోరుతున్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**– తహసీల్దార్ వెంకటరమణ**

**గడివేముల, డిశంబర్13, ప్రభాతవార్త;**
భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని, ఈ అవకాశాన్ని భూ సమస్యలు ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వెంకటరమణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని కొరపోలూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతుల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు రెవెన్యూశాఖ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొరపోలూరు సర్పంచ్ మూలింటి మాలిక్‌బాషా, వీఆర్వో అనిల్‌కుమార్, వీఆర్‌ఏ తిమ్మయ్య, రైతులు పాల్గొన్నారు.



# మద్దత్తు ధరతో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయండి

**నంద్యాల, డిశంబరు 13, ప్రభాతవార్తప్రతినిధి**



రైతు నష్టపోకుండా మద్దత్తు ధరతో వరి దాన్యాన్ని కొనుగోలు చేయాలని జేసి విష్ణుచరణ్ మిల్లర్లు, ట్రేడర్లకు సూచించారు. శుక్రవారము కలెక ్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్సు హాలులో వారి దాన్యం మద్దత్తు ధరతో కొనుగోలు అంశంపై రైస్ మిల్లరుప్లు ట్రేడర్లతో సమావేశము నిర్వహించారు. ఈసందర్భముగా జేసి మాట్లాడు తూ ప్రస్తుత వ్యవసాయ సంవత్స రములో జిల్లాలో విర పంట దిగుబడి అదికముగా వచ్చిందన్నారు. జిల్లాఓ ఎన్డిఎల్ఆర్ 7 మరియు బిపిటి 5204 వెరైటీ రకాల వరి ధాన్యం దిగుబడులు జిల్లాలో అదికముగా వచ్చాయన్నారు. రైతులు పండించిన వరి దాన్యానికి మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలల్లో కూడా మంచి ధర ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విదముగా ప్రస్తుత సీజన్‌లో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పంట దిగుబడి అదకముగా రావడము వలన కొంత మేర దరలు తగ్గియన్నారు. కొన్ని చోట్ల విర దాన్యాంలో తేమ శాతము సాకుగా చూపి మిల్లర్లు ట్రేడర్లు మద్దత్తు ధర కంటే తక్కువ ధరను దాన్యం కొనుగోలు చేస్తున్నట్లుమా దృష్టికి వచ్చిందన్నారు తేమశాతము తక్కువగా చూపిరైతుల నుండి దాన్యాన్ని మద్దత్తు ధర కరంటే తక్కువ ధరకు కొనుగోలు చేసినట్లయితే అలాంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జేసి తెలిపారు. రైతులు తమ దాన్యంలో తేమ శాతన్ని సమీపములోని రైతు సేవా కేంద్రాల్లో పరీక్షలు చేయించుకోవాలని జేసి సూచించారు. ఏ ఒక్క రైతు మద్దత్తు ధర కంటే తమదాన్యాన్ని విక్రయించి నష్టపోద్దని జేసి ఈసందర్మముగా రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో డియస్ఓ వెంకట్రాముడు, డియం సివిల్ సప్లై రాజు నాయక్, అన్ని మిల్లర్ల ట్రేడర్లుపాల్గొన్నారు.